కర్నూలు | నంద్యాల
వార్త
29 డిసెంబరు 2022 గురువారం పేజీలు 4

మాకుటుంబం ఈస్థాయికి కారణం కార్యకర్తలే..

- డబ్బులు, మద్యం ఇచ్చి పిలుచుకునే స్థితి టిడిపిది : ఎమ్మెల్యే శిల్పా

నంద్యాల, డిసెంబరు 28, ప్రభాతవార్తః రాజకీయంలో ఎన్నో మార్పులు,చేర్పులు సహజమే అంటూ మాతండ్రి శిల్పా మోహన్‌రెడ్డి, మా కుటుంబం సైతం ఈస్థాయిలో ఉన్నామంటే నంద్యాల నియోజకవర్గ కార్యకర్తలేనని వారికి జీవితాంతం రుణపడి ఉంటమాని కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకునే తత్వం మాకుటుంబానిది అంటూ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రథమనందీ దేవస్థానంలో నంద్యాల నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్‌మాబున్నిసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టరు సునీత అమృతరాజ్, ఎపిఎన్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్ర బాబునాయుడును ఇక ప్రజలు నమ్మె పరిస్థి తుల్లో లేరని పేర్కొన్నారు. టిడిపి పార్టీని ఎన్ని జాకీలు పెట్టి లేపినా లేచే పరిస్థితి లేదన్నారు. ఈకార్యక్రమానికి ప్రజలు రాకపోవడంతో డబ్బులు,మద్యం ఇచ్చి పిలుచుకునే దుస్థితికి టిడిపి చేరిందన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలబడిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లే అన్నారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌తో పాటు ముగ్గురు కన్వీనర్లు అందులో ఇద్దరు పురుషులు, ఒక మహిళను ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు అర్హులకు అందేవిధంగా చూడడం కోసమే కన్వీనర్లనునియమించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరు కష్టపడి వైసీపీ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కైపరాముడు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ శివరాంతో పాటు పలువురు వైసీపీ కౌన్సిలర్లు, కో-అప్సన్ సభ్యులు, ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

బడుగుల పక్షం నిలవని, ప్రజా క్షేమం పట్టని..
ప్రతిపక్షం ఉండడం రాష్ట్ర ప్రజల ఖర్మ..!

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బడుగులను అభివృద్ధి చేస్తూ ప్రజా సంక్షేమం చేపడుతుంటే వీటినేటిని పట్టించుకోని ప్రతిపక్షం ఉండడం రాష్ట్ర ప్రజల ఖర్మ అన్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విద్యార్థులను పేదలు బడికి పంపించేందుకు భారంగా మారకూడదనే ఉద్దేశ్యంతో అమ్మఒడి, విద్యాదీవెన, విద్యావసతులు వంటి పథకాలను ప్రవేశపెడితే ప్రతిపక్షాలు ఉచితాలను ఇవ్వడం సరికాదని విమర్శించడం తగదన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం ప్రభుత్వం పనిచేస్తుంటే ఇదేం ఖర్మ, బాదుడే బాదుడు అంటూ కొందరు వీధులు పట్టుకోని తిరగడం వారికి బడుగులు, ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు

బేతంచెర్ల,డిసెంబర్28,ప్రభాతవార్త: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(శేషారెడ్డి ఉన్నత పాఠశాల)నందు విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ,పట్టణంలోని బయటిపేట నుండి మడల్ వరకు రోడ్డు నిర్మాణ శంకుస్థాపన,హెచ్ కొట్టాల వద్ద వాల్మీకి భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవులు ఇస్తూ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నరన్నారు. ప్రతిపక్షం మాత్రం ఆదరణ పేరుతో ఇస్త్రి పెట్టె,దువ్వెన,కత్తెర ఇవ్వలేదంటూ విమర్శించడం బడుగుల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆర్థిక మంత్రి బుగ్గన అన్నారు. నాడు-నేడు పనులతో పాఠశాలల అభివృద్ధికి దాదాపు రూ.25వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.వీటితోపాటు అత్యంత నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో బైజ్యూస్ విషయ పరిజ్ఞానంతో కూడిన రాష్ట్రంలోని దాదాపు 4.60లక్షల మంది విద్యార్థులకు,60వేల మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను అందించడం జరుగుతుందన్నారు.విద్యార్థులను పేదలు బడికి పంపించేందుకు భారంగా మారకూడదనే ఉద్దేశ్యంతో అమ్మఒడి, విద్యాదీవెన, విద్యావసతులు వంటి పథకాలను ప్రవేశపెడితే ప్రతిపక్షాలు ఉచితాలను ఇవ్వడం సరికాదని విమర్శించడం తగదన్నారు.ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం ప్రభుత్వం పనిచేస్తుంటే ఇదేం ఖర్మ,బాదుడే బాదుడు అంటూ కొందరు వీధులు పట్టుకోని తిరగడం వారికి బడుగులు,ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు.ప్రజా సంక్షేమాన్ని చేపట్టే ప్రభుత్వం పట్ల ప్రజలందరూ అండగా ఉన్నారని ఆయన అన్నారు.అంతకు ముందు రూ.2.30కోట్లతో పట్టణంలోని బయటిపేట నుండి మడల్ వరకు తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే హెచ్ కొట్టాల వద్ద రూ.2కోట్లతో నిర్మించనున్న వాల్మీకి భవనానికి ఆయన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భూమి పూజ చేశారు.ఆయా కార్యక్రమాలలో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, ఎంఈవో సోమశేఖర్,పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

14 మంది వైసీపీ ఎమ్మెల్యేలున్నా జిల్లాకు ఓరిగింది ఏమిలేదు..!

కర్నూలు న్యూసిటి, డిసెంబరు 27, ప్రభాతవార్తః ఉమ్మడి కర్నూలు జల్లాలో వైసీపీకి 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలను గెలిపిస్తే కర్నూలు జిల్లాను అన్ని రంగాల్లో అత్యంత వెనకబడిన జిల్లాగా దిగజార్చారని తెలుగుదేశం జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కర్నూలు, నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకటరెడ్డిలు అరోపించారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధితో పాటు వెనకబడిన జిల్లాల వెనకబాటుతనాన్ని పరిష్కరించేందుకు సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి సన్నద్ధమై గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ వంటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం జిఓలను ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే నిమిత్తం ఇండస్ట్రీయల్ హాబ్‌ను, ఎన్నో పరిశ్రమల స్థాపనకు శ్రీకారం చుట్టారన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంఅవకతవకలు జరిగాయంటూ అప్పటి ప్రభుత్వం ఇచ్చిన జిఓలను రీటెండరింగ్ పేరుతో రద్దుచేస్తు ఉత్తర్వులిచ్చారని విమర్శించారు. కర్నూలు టిడిపి అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఆయకట్టు రైతాంగానికి ప్రతిఎకరాకు సాగునీరు అందించి రైతులకు మేలు చేస్తామని హామిలు ఇచ్చి ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్‌చెప్పె మోసపూరిత వాగ్దానాలకు లోనుకావద్దని, వైసీపీని గెలిపిస్తే రాష్ట్రాన్ని స్మశానం చేస్తారని అప్రమత్తంగా వ్యవహరించి రాష్ట్రం కోసం పరితపించే ప్రజల కోసం పాటుపడే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబును అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. నంద్యాల నాగేంద్ర, సోమిశెట్టి నవీన్, పోతు రాజు రవికుమార్, ప్రభాకర్ యాదవ్, నందిమధు, యస్ అబ్బాస్, హనుమంతరావు చౌదరి, పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో.. కష్టపడి పనిచేయాలి

- రాష్ట్ర కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు,డిసెంబరు 28,ప్రభాతవార్త : రానున్న 2024 ఎన్నికల్లో వైకాపా నాయకులు,కార్యకర్తలు ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద మండలాల సచివాలయ కన్వినర్లు, వాలంటరీలతో మంత్రి జయరాం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూకొత్తగా నియమించిన పార్టీ సచివాలయ కన్వినర్లు గ్రామసచివాలయ వాలంటర్లు కీలకపాత్ర పోషిస్తారన్నారు. గ్రామాల్లో వాలంటరీల ద్వారా ప్రజలకు రాష్ట్రంలో రూ.3లక్షల25వేల కోట్ల వివిధ సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. సిఎం జగనన్న చేస్తున్న మంచిని ప్రజలకు మరింత దగ్గరగా చేరేవిధంగా సచివాలయ కన్వినర్లు పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్ చెప్పిన విధంగా మనందరి టార్గెట్ 2024ఎన్నికల్లో 175/175 విజయం సాధించాలన్నారు. తెదేపా అధినాయకుడు చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు,3మండలాలకు సంబందించిన ఎంపిపి సభ్యులు,ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం

: కబడ్డి పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు

కర్నూలు, డిసెంబరు28, ప్రభాతవార్త : పంచలింగాల గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీల ముగింపు, బహుమతులు ప్రధానం కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సబ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు .అనంతరం రాజ్యసభ మాజీ సబ్యులు టీజీ వెంకటేష్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు .తుది పోటీల అనంతరం క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుధాకర్, మనోహర్ రెడ్డి, తిరుపాల్, నాగరాజు, ప్రసాద్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో రాజ్యసభ మాజీ సబ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పంచలింగాల గ్రామం తో తనకు 50 సంవత్సరాలుగా అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే తాను ఈ గ్రామంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్టు వివరించారు .తాను మంత్రిగా ఉన్న సమయంలో పంచలింగాల, గొందిపర్ల ,తాండ్రపాడు, దేవమడ తదితర గ్రామాల ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న ఉద్దేశంతో ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేసి సాగునీరు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేశామని చెప్పారు .తన తర్వాత రాష్ట్రంలో ఒక్క ఎత్తిపోతల పథకం కూడా ఏర్పాటు కాలేదన్నారు. పంచలింగాల గ్రామంలో ఇంటింటికి కులాయి ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వివరించారు .అలాగే గ్రామస్తుల ఉపాధి కోసం నదిలోని ఇసుకను ఎద్దుల బండి ద్వారా తోలుకునేందుకు అనుమతులు ఇప్పించామని చెప్పారు .తుంగభద్ర నదిలో బ్రిడ్జి కం చెక్ డ్యాం కు 90 కోట్ల రూపాయలతో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డితో శంకుస్థాపన చేయించానని చెప్పారు. అది పూర్తయి ఉంటే ఈ గ్రామాలకు మంచి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేవని చెప్పారు. అన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు తాను క్రీడలను ప్రోత్సహించానని వివరించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి ఎంచుకున్న రంగాల్లో మరింత రాణిస్తారని గుర్తు చేశారు. జిల్లా ప్రజలకు క్రిస్మస్, మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ ఎంపీ టీ.జీ. వెంకటేష్ తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ పంచలింగాల గ్రామంలో మాజీ కేంద్రమంత్రి టీజీ వెంకటేష్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని వివరించారు .ఆయన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థకు మౌలిక వసతుల ఏర్పాటు

: సంబంధిత శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

కర్నూలు, డిసెంబర్28, ప్రభాతవార్త : జగన్నాథ గట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థ కు సంబంధించిన మౌలిక వసతుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం జగన్నాథ గట్టు పై ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ మీటింగ్ హాల్‌లో ఆ విద్యా సంస్థకు సంబంధించి అవసరమైన ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. సమీక్షలో ఐఐఐటిడిఎం డైరెక్టర్ డివిఎల్‌ఎన్ సోమయాజులు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, ఐఐఐటీడీఎం రిజిస్ట్రార్ కె.గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐఐటిడిఎం డైరెక్టర్ డివిఎల్‌ఎన్ సోమయాజులు తమ విద్యా సంస్థ కు అవసరమైన భూమి, కాంపౌండ్ వాల్ నిర్మాణం, నీటి సరఫరా, విద్యుత్, గార్బేజ్ కలెక్షన్ తదితర సమస్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఐఐఐటిడిఎం కు అదనంగా మరో 38 ఎకరాల భూమి కేటాయింపు చేసేందుకు ప్రభుత్వానికి అలియనేషన్ ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు..విద్యా సంస్థ భవన సముదాయం చుట్టూ 4 కిలోమీటర్ల పొడవు తో చేపడుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకో వాలని ఆర్ అండ్ బి డిఈ విజయ భారతి ని కలెక్టర్ ఆదేశించారు. ఐఐఐటీడిఎం కు ప్రస్తుతం ఉన్న సింగిల్ రోడ్డు పాడైపోయిందని తద్వారా విద్యార్థులు ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, డబుల్ రోడ్ ను వేయాలని డైరెక్టర్ కోరారు.. అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయని, ఈ అంశంపై పంచాయతీ రాజ్ ఇంజనీర్ల తో మాట్లాడి త్వరితగతిన రోడ్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జగన్నాథ గట్టుపై బోర్‌వెల్ తవ్వకం వీలు లేనందున, మెయిన్ సంప్ కు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అంశంపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు..హై టెన్షన్ లైన్ తరలింపు కు సంబంధించి సర్వే, ఇతర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు.. అప్రోచ్ రోడ్డు వెంట వీధి లైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిపివో నాగరాజు నాయుడు ను ఆదేశించారు..విద్యా సంస్థలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ పదార్థాల సేకరణ కు తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఐఐఐటీ డిఎం పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న సర్కిల్ వద్ద ఉన్న రోడ్ పక్కన కలెక్టర్ , డైరెక్టర్ మొక్కలు నాటారు..సమావేశంలో కర్నూలు ఆర్డీవో హరి ప్రసాద్, ఐఐఐటీ డిఎం ఆర్కిటెక్ట్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడి ఈవో ధర్మారెడ్డిని.. ఓదార్చిన పలువురు ప్రముఖులు

జూపాడుబంగ్లా, డిసెంబర్ 28. ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాణాధికారి ధర్మారెడ్డిని పలువురు ప్రముఖులు మంగళవారం ఓదార్చారు.పుత్రశోకంతో వున్న ధర్మారెడ్డిని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, మంచిలీ పట్నం ఎంపి బాలసౌరి, మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్, చంద్రమౌళి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ధర్మారెడ్డిని పరామర్శించారు.కర్నూల్ జిల్లా ఎస్‌పి సిద్దార్థ కౌశల్,ఆర్‌టిసి ఎండి ద్వారక తిరుమలరావు, ఘన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ,మాజీ ఎంపి బుట్టారేణుక, టిటిడి బోర్డు మెంబర్ దాసరి కిరణ్, కర్నూలు ఆర్‌టిసి ఆర్‌ఎం వెంకటరామమ్, కడప ఈడి గోఖినాథ్‌రెడ్డి, విజయవాడ ఈడి బ్రహ్మానందరెడ్డి, చంద్రమౌళిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వారు ధర్మారెడ్డిని ఓదార్చి తమ ప్రగఢాసానుభూతి తెలిపారు. జూపాడుబంగ్లా జెడ్పీటిసీ పోచా జగదీశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి,వైకాపా నాయకులు పోచా హేమశేఖంరెడ్డి, తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి, ధర్మారెడ్డి తమ్ముడు నాగేశ్వరరెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డిలు ఉన్నారు.

అన్ని వ్యవస్థలను.. వైసీపీ ప్రభుత్వం నాశనం చేసింది

- ఐఏఎస్, మీడియా, ప్రతిపక్షాలను తిట్టాలట..
- మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా

నంద్యాల విద్య, డిసెంబరు 28, ప్రభాతవార్తః వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాలుగా అభివృద్ధిని మరిచిపోయి అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. అదిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు బుదవారం పట్టణంలోని 14వ వార్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. భూమా ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలు నిర్వర్యం అయ్యాయన్నారు. విద్వంసం, దోపిడి మినహా మూడున్నర సంవత్సరాలుగా అభివృద్ధి మరిచిపోయిందన్నారు. ఇప్పటి వరు ఎమ్మెల్యేలతో ప్రతిపక్షాన్ని తిట్టించిన జగన్ తాజాగా ఐఏఎస్‌లను ప్రతిపక్షంపైకి,మీడియాపైకి ఉసిగొల్పి తిట్ల పునానం చేయమని చెప్పడం దిగజారుడు రాజకీయం కాదా అనిప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో జగన్ సర్కార్‌ను, శిల్పా సామ్రాజ్యాన్ని ప్రజలు తరిమికొట్టె రోజులు దగ్గరపడ్డాయన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ప్రతికార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌గౌడ్, అదినారాయణ, సూరజ్, వలి,దస్తగిరి, వినయ్, భాస్కర్‌రెడ్డి, జిలాని, బిసి గోవిందనాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎసిబీ వలలో.. అవినితి చేపలు..!

కర్నూలు క్రైమ్,డిసెంబర్,28, ప్రభాతవార్తః కర్నూలు రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో పని చేసున్న ఆర్ ఐ విజయ్ కుమార్ సర్వేర్ జిలాని లు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కర్నూలు సమీపంలోని నిర్జూరు గ్రామానికి శ్రీనివాసులు కి అదే గ్రామంలో 88 సెంట్ల స్థలం ఉంది అందులో 38 సెంట్ల స్థలంలో ఇంటి నిర్మాణం అనుమతి కోసం ధరఖస్తు చేసుకోగా ఆర్ఐ సర్వేర్ లక్ష అరవై వేల రూపాయలు డిమాండ్ చేశారు.లక్ష ఆరవై వేల నగదు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని నిందితులను అదువులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏసిబి డిఎస్పీ తెలిపారు.

ప్రేమించి పెళ్లి చేసుకుని భర్తను చంపించిన భార్య..!

కర్నూలు క్రైమ్,డిసెంబర్ 28, ప్రభాతవార్త ః నగరంలోని షరీఫ్ నగర్ నందు గల సవారి తోటలో జరిగిన యువకుడి దారుణ హత్యపై నాలుగో పట్టణ పోలీసులు కేసులు చేదించి ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు కర్నూలు డిఎస్పీ కెవి మహేష్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి గత ఆరు సంవత్సరాల క్రితం కుమ్మరి అరుణ మృతుడైన ఆమోష్‌ను ప్రేమించి వివాహం చేసుకున్నారు.బతుకు నిమిత్తం ఇరువురు ప్రైవేటు కంపేనీలలో విధులు నిర్వహిస్తూ కుటుంబ పోషణ సాగించేవారు. ఆమోష్ ను స్నేహితుడైన సూర్య ప్రదీప్‌తో సన్నిహితం పెరిగింది అరుణ తన భర్త ఆయినా ఆమోష్ శారీరంకంగా ఎంతో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఎలాగైన తనను హత మారిస్తే మనమిద్దరం వివాహం చేసుకుందామని ఈ దారుణానికి ఓడి కట్టింది అరుణ పై వ్యామోహం ఉన్న సూర్య ప్రదీప్ తన స్నేహితుడు జీవన్ సహాయంతో పథకం ప్రకారం మ్యాన్షన్ హౌస్ బాటిల్ ఫ్యాన్ రాడ్ రాయితో హతమార్చి అనంతరం పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు ముద్దాయిలు అంగికరించినట్లు కర్నూలు డిఎస్పీ మహేష్ తెలిపారు. ఇంత త్వరగా ఈ కేసును చేదించిన నాలుగో పట్టణ సిఐ శంకరయ్యను వారి బృందాన్ని డిఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

అర్ధరాత్రి అటోలో సబ్సిడి బియ్యం స్మగ్లింగ్..

- స్మగ్లర్లు, రౌడీషిటర్లు, ఎరుకలి వీరేష్, బోయ విజయ్‌కుమార్
- పాత్రికేయున్ని బుజ్జగించి రూ.10 వేల అశచూపిన వైనం
- వినకపోవడంతో బెదిరించిన స్మగ్లర్లు
- సూత్రదారి కానిస్టేబుల్... పోలీస్‌స్టేషన్‌గా రవాణా
- నిద్రావస్థలో నందవరం ఎస్ఐ

నందవరం, డిసెంబరు 28, ప్రభాతవార్తః అర్ధరా త్రి జనమంతా గాఢనిద్రలో గుర్రుమంటూ గురకలు పెడుతూ నిద్రపోతున్న సమయంలో నిశీదరాత్రిలో రయ్‌రయ్ మంటూ వస్తున్న 4 వాహనాల శబ్దం... అవికూడ అతివేగంగా వస్తున్నాయి... ఆవాహనాల్లో ప్రజలకు ప్రభుత్వం సరఫరా చేసే సబ్సిడి బియ్యం రవాణా అవుతుంది. ఏవరైనా పట్టుకుంటారేమోనని అన్న భయంతో డ్రైవర్లు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వాహనాలు నడుపుతున్నారు. వాటి వెనకే స్మగ్లర్లు, రౌడీషిటర్ ఎరుకల వీరేష్ నేరచరిత్ర కలిగిన బోయ విజయ్‌కుమార్‌లు వస్తున్నారు. ఏవరైనా అడ్డుకుంటే భుజబలం, కులాన్ని అడ్డుపెట్టుకొని బెదిరించి పలాయనం చిత్తగిస్తుంటారు. ఎమ్మిగనూరులో సబ్సిడి బియ్యం స్మగ్లింగ్ ప్రారంభమై దాదాపు 6 నెలలు కావస్తుంది. పట్టణంలో కారుచౌకగా బియ్యం కొని స్మగ్లర్లు అవే కిలో రూ.40ల చొప్పున కర్నాటకలో విక్రియించుకుంటున్నారు. ఒక్కొక్క లారీ లోడుకు అన్నిఖర్చులు పోను రూ.4 లక్షలు రోజుకు మిగిల్చికుంటున్నారు. ఈ సులభమైన స్మగ్లింగ్‌వ్యాపారాన్ని గత కొన్ని రోజులుగా కొనసాగిస్తున్నారు. గతంలో ఇంటలిజెన్స్ నిఘా విభాగం అధికారులు సబ్సిడి బియ్యం స్టాక్‌పాయింట్‌లో పట్టుకోవడం జరిగింది. అప్పట్లో ఎరుకల వీరేష్‌ను ఆయన గురువు కానిస్టేబుల్ తప్పించి ఆస్థానంలో ఎరుకల వీరేష్ తమ్మున్ని ముద్దాయిని చేశారు. అప్పటి నుంచి కానిస్టేబుల్ అండదండలతో ఎరుకల వీరేష్, బోయ విజయ్‌కుమార్‌లు బియ్యం స్మగ్లింగ్ దందాను మరింత వేగం చేశారు. నిత్యం ఐదులారీల బియ్యాన్ని సరిహద్దు దాటిస్తున్నారు. ఇదే క్రమంలో ఈనెల 27న అర్ధరాత్రి నందవరం మీదుగా మూడు అటోలు, ఒక మీని లారీ సబ్సిడి బియ్యంతో బయలుదేరాయి. సమాచారం అందుకున్న పత్రికా విలేఖరి వాటిని వెంబడించారు. ముగతి గ్రామం వద్దకు రాగానే అటోలను అడ్డగించి నిలిపివేశారు. అటో దిగి వచ్చిన బోయ విజయ్‌కుమార్ నీకేందుకు వదిలేయ్ అంటూ విలేఖరిని బుజ్జగిస్తునే భయపెట్టె ప్రయత్నం చేశారు. అయితే మీరు స్మగ్లింగ్ చేస్తుంది సబ్సిడి బియ్యమే కదా అని గట్టిగా అడిగాడు. దీంతో తెల్లముఖం వేసి వీరేష్ విలేఖరిని లాక్కెళ్ళి బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఎంతకి విలేఖరి మాట వినకపోయేసరికి బెదిరింపులు మొదలుపెట్టారు. 8 మంది గుంపుగా రావడంతో భయపడిన పాత్రికేయుడు పక్కకు తప్పుకున్నారు. ఇలాంటి చీకటి వ్యాపారాలు చేయించడంలో సిద్ధహస్తుడైన కానిస్టేబుల్ అందుకే ఇలాంటివారిని పెంచి పోషిస్తునా న్నాడు. ఈయన అండతో రౌడీషిటర్లు బియ్యం స్మగ్లింగ్ నిర్భయంగా కొనసాగిస్తున్నారు. పోలీస్‌స్టేషన్ ఉంది అని తెలిసి కూడ స్మగ్లర్ అక్రమంగా బియ్యం తరలించడానికి కానిస్టేబుల్ ఏమైనా అక్కడ అధికార సిబ్బందిని లొంగదీసుకున్నాడా అన్న అనుమానం కూడ కలుగుతుంది. బియ్యం వ్యాపారమే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం, గుట్కా వివిధ రకాల వ్యాపారాలు కొనసాగిస్తుంటే నందవరం ఎస్ఐ మాత్రం తమకేమి పట్టనట్లు పోలీస్‌స్టేషన్‌లో కూర్చొని సివిల్ పంచాయితీలు చేసుకుంటూ నిద్రావస్థలో ఉన్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ నందవరం పోలీస్‌స్టేషన్‌పై నిఘా వేయించి అక్రమార్కుల భరతం పట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఎస్ఆర్‌బీసీ కాలువలోకి దూసుకెళ్లిన టిప్పర్..

మిడుతూరు, డిశంబర్28, ప్రభాతవార్త ; మండలంలోని అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్ ఎదురుగా ఉన్న ఎస ఆర్‌బీసీ కాలువ బ్రిడ్జి మలుపు నుంచి జలకనూరు వైపు వెళ్లే దారిలో దాదాపు పర్ లాంగు దూరంలో ఒక టిప్పర్ ఎస్ఆర్‌బీసీ కాలువలోనికి వెళ్లింది. గత రాత్రి పొద్దుపోయాక ఈ ప్రమాదం జరిగినట్లు తెఇసింది. టిప్పర్ డ్రైవర్ ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. ఇంకా టిప్పర్ ఎస్ఆర్‌బీసీ కాలువ నీటిలో తేలియాడుతుంది.

కమ్మేస్తున్న మొగిలి..

మిడుతూరు, డిశంబర్28, ప్రభాతవార్త ; మండలంలో మొగలి తన విశ్వరూపం చూపిస్తుంది. ఉదయం 9 గంటల వరకు మంచు పొగలా మొగలి కమ్ముకోవడంతో వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణిస్తున్నారు. మరికొందరు ఒగలి కమ్ముకున్న ప్రాంతంలో ప్రయాణించడానికి సులభంగా ఊపిరి పీల్చుకోలేక దగ్గుతూ ఇబ్బంది పడుతున్నారు. కనీసం ఒక మీటర్ దూరంలో కూడా ఎదురెదురుగా వాహనాలను, మనుషులను గుర్తించలేని విధంగా మొగలి కమ్ముకుంటుంది. ఎన్నడూ లేనివిధంగా ఈ యేడాది ఈ ప్రాంతంలో మొగలి అధికంగా కమ్ముకోవడం విశేషం.

రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శిని సత్కరించిన టీడీపీ శ్రేణులు

బేతంచెర్ల,డిసెంబర్28,ప్రభాతవార్త: రాష్ట్ర టీడీపీ క్రిస్టియన్ సెల్ కార్యదర్శిగా ఎంపికైన మేకల నాగరాజును బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,టీడీపీ అనుబంధ సంఘాల నాయకులు దుశ్శాలువలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవలు అందించిన మేకల నాగరాజును స్టేట్ క్రిస్టియన్ సెల్ కార్యదర్శిగా ఎంపిక చేయడం హర్షణీయమని వారన్నారు.మేకల నాగరాజు మాట్లాడుతూ పార్టీ తన పై పెట్టిన బాధ్యతను శక్తివంచనలేకుండా పనిచేసి పార్టీ విజయం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు రూబెన్,సుమంత్,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాయక్,పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్,రామ్మూర్తి,పలువురు నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

– కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్‌డిప్యూటీ డిఈఓ హనుమంతరావు

పగిడ్యాల, డిశంబరు 28, ప్రభాతవార్త : 10వతరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ డిప్యూటీ డిఈఓ హనుమంతరావు అన్నారు. పగిడ్యాల జెడ్పీపాఠశాలలో బుధవారం ఇన్‌చార్జ్ డిప్యూటీ డిఈఓ తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానోప ధ్యాయులు మధుసూధనరావు అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృదాచేయకుండా చదువుకోవాలన్నారు. రానున్న 10వ తరగతి విద్యార్థులు బాగా చదువుకుని పరీక్షల్లో వందశాతం మంచి మార్కులతో ఉత్తీర్ణత శాతం సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకుని రావాలనీ ఇన్‌చార్జ్ డిప్యూటీ డీ ఈఓ హనుమంతరావు అన్నారు. అనంతరం అయనకు ఉపాధ్యాయుల అధ్వర్యంలో దుశ్శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమోసును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

– ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ

ఆలూరు,డిసెంబరు 28,ప్రభాతవార్త : గోనెగండ్ల మండలం అల్వాల గ్రామానికి చెందిన మాదిగ ఆమోసును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్‌అండ్ బిగెస్ట్‌హౌస్‌లో వారు నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ మాదిగ ఆమోస్ కులాంతర వివాహం చేసుకున్నందుకు కులదురహంకార హత్యకు గురయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేయడమే కాకుండ మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతుడి కుటుంబానికి రూ.50లక్షలు ఆర్థిక సహాయం చేసి 5ఎకరాల భూమి,ప్రభుత్వ ఉద్యోగం,గృహము ఇతర సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు,ఉచ్చీరప్ప,రాజశేఖర్,బాబు,సుధ తదితరులున్నారు.

ప్రభుత్వ లక్ష్యం ప్రజల భాగస్వామ్యంతోనే నెరవేరుతుంది

పగిడ్యాల, డిశంబరు 28,ప్రభాతవార్త : ప్రభుత్వ లక్ష్యం ప్రజల భాగస్వామ్యంతోనే నెరవేరుతుందనీ సర్పంచ్ పెరుమాల శేషన్న అన్నారు. బుధవారం స్రీశక్తి భవనంలో బుధవారం సర్పంచ్ పెరుమాల శేషన్న అధ్యక్షతన జీపీడిపి గ్రామపంచాయతీ ప్రత్యేక గ్రామ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ లక్షాలను నిర్ధేశించుకుని ప్రణాళికా బద్దంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ భాగస్వాములు కావాలన్నారు. అప్పుడే లక్ష్యాలను సాధించకలమనీ సర్పంచ్ పెరుమాల శేషన్న అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, పంచాయతీ పరిధిలోని సచివాలయ సిబ్బంది, అరోగ్యసిబ్బంది. ఉపాధి సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, అన్ని శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు

సూగూరు(మంత్రాలయం,డిసెంబర్ 28,ప్రభాతవార్త:

మండల పరిధిలోని సూగూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ పెద్దలు అందరూ కలిసి చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గర్జి గోపినాథ్, దాసు,ఆనందు,నాగప్ప,హనుమన్న,హనుమంతప్ప,ఎహెజ్కేలు,యేసురాజు,ప్రభాకర్,సుజ్ఞానం,ఇజ్రాయేల్,తోటయ్య,దుబ్బన్న,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా యలగల రామచంద్రుడు

బండిఆత్మకూరు, డిసెంబరు 28, ప్రభాతవార్తః సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా సంతజూటూరు సర్పంచ్ యలగల రామచంద్రుడును నియమించడం జరిగింది. ఈమేరకు పంచాయితీరాజ్ వ్యవస్థ అధ్యక్షులు వై బివి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రం అందించడం జరిగింది. ఈసందర్భంగా యలగల రామచంద్రుడు మాట్లాడుతూ సర్పంచుల అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.

గ్రామాభివృద్ధే తమ లక్ష్యం : సర్పంచ్ సుధాకర్

హొళగుంద,డిసెంబరు 28,ప్రభాతవార్త : గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని ఎండి సర్పంచ్ జి సుధాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామంలో గ్రామ ఫ్రంట్‌లైన్ వర్కర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ తాగునీరు,డ్రైనేజీ,సిసిరోడ్లు, విద్యుత్ దీపాలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. భవిష్యత్తులో గ్రామంలో అభివృద్ధి ఎలా చేయాలో ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మహమ్మద్ షఫీ,వైసిపి నాయకులు గోవర్ధన్‌రెడ్డి,వార్డుమెంబర్ కొండయ్య, గాదిలింగ, సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా ప్రజలకు పోలీసుల విన్నపం

నంద్యాల క్రైం, డిసెంబరు 27, ప్రభాతవార్తః నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏవరైనా మొబైల్ పొగొట్టుకున్న యేడల జిల్లా పోలీస్ కార్యాలయంలోని 9121101107 అనే నంబరుకు హాయ్..హాయ్.. అనిపెట్టండి.ఒక టెక్స్‌మేసేజ్ వాట్సాప్ ద్వారా పంపడం వల్ల మీరు ఒక లింకును ఆటోమెటిక్‌గా రీసివ్ చేసుకుంటారు. సదరు లింకు నందు మీ యొక్క సమాచారం మరియు, పోయిన మొబైల్ యొక్క డిటైల్స్ ఎంటర్‌చేయడం ద్వారా ఆ మొత్తం సమాచారం పోలీస్‌వారికి వస్తుంది. మీరు పెట్టిన సమాచారాన్ని మేం క్రాస్ చేసి చెక్‌చేసుకొని మొబైల్స్‌ను రికవరీ చేయడానికి ప్రయత్నించి పోగొట్టుకున్న మీ మైబైల్‌ను సదరు నంబరుతో రికరీ చేసి ఇవ్వగలమని విజ్ఞప్తి చేశారు.

కర్నూల్లో నూతన రిలయన్స్ ట్రెండ్స్ నూతన స్టోర్

కర్నూలు న్యూసిటి, డిసెంబరు 27, ప్రభాతవార్తః భారతదేశంలో అతిపెద్ద మరియు వేగముంగా వృద్ధి చెందుతున్న అప్పారెల్, పుట్వేర్, యాక్సరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ కర్నూలు జిల్లాలోని టిజివి అనంత సిటి సే ్వర్ మాల్ న్యూబస్టాండ్ రోడ్ రివర్ వ్యూ కాలనీలో 3వ నూతన స్టోర్‌ను ప్రారంభించింది. 12600 అడుగుల గల ఈ నూతన ట్రెండ్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, మరియు ఆకర్శణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. ఈస్టోర్ కర్నూలు ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలతో అత్యధిక విలువ కలిగి ఉంది. కస్టమర్ల సంతృప్తికరమైన ధరలకు అధునిక ఉమెన్స్ వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఫ్యాషన్ యాక్సరీస్ కోసం విలక్షణమైన ప్రతే ్యక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చును. ప్రతే ్యకమైన ప్రారంభోత్స వపు అఫర్ కింద రూ.3999 కొనుగోలుపై వినియోగదారులు రూ.2000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారు.

సాయి కృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేయాలి

కర్నూలు విద్య, డిసెంబరు 27, ప్రభాతవార్తః నగరంలో ఉన్న సాయి డిగ్రీ కళాశాలకు చెందిన రాజ్‌కుమార్ అనే విద్యార్థి ఈనెల 22న కళాశాలకు చెందిన హాస్టల్‌లో అనుమానస్పద మృతి చెందాడు. ఈ మృతిపై పలు అనుమానాలున్నాయని దానిపై సమగ్ర విచారణ చేయాలని పిడిఎస్‌యు రా ష్ట్ర కార్యదర్శి ఓంకార్ డీర్ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలకు సంబంధించిన హాస్టల్‌లోకి విద్యార్థులు మద్యం తెచ్చుకొని సేవిస్తున్నా కూడ అక్కడ వున్న యాజమాన్యం చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల ఇలాంటి ఘటన జరిగిందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు హాస్టల్‌ను బార్‌లాగా ఏర్పాటు చేసు ్తన్నారు. చనిపోయాక ముందు ఆ రోజు రాత్రి రాజ్‌కుమార్ అతడి స్నేహితులు కలిసి హాస్టల్‌లో మద్యం సేవించారన్నారు. ఉదయం బాత్రూంలో చనిపోయాడు అంటే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి కళాశాలలపై చర్యలు తీసుకొని సమగ్ర విచారణ చేయాలని కోరారు. కార్యక్రమంలో నగర నాయకులు నితిన్, అభి, శరత్, విశ్వనాథ్ తదితరులు పాల్గొనా న్నారు.

150 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

– నిర్వాహకునిపై కేసు నమోదు

వెల్దుర్తి,డిసెంబర్28,ప్రభాతవార్త : వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయరహదారి ప్రక్కన చెరుకులపాడు రోడ్డులో రైస్‌మిల్ వద్ద గల గుడిసెలో అనుమతులు లేకుండా నిల్వఉంచిన 150 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని మంగళవారం రాత్రి విజిలెన్స్ డిఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అధికారులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ కేశవరెడ్డి,తహశీల్దార్ వెంకటనారాయణ,సిఎస్‌డిటి నవీన్ అక్కడకు చేరుకొని బుధవారం వెల్దుర్తి విఆర్ఓ రామక్రిష్ణారెడ్డిచే పంచనామా నిర్వహించి రెండు వాహనాల్లో ఆ బియ్యాన్ని కర్నూలు సివిల్ సప్లయ్ గోడౌన్‌కు తరలించారు.పట్టుబడిన బియ్యానికి సంబంధించి నిర్వాహకులైన చింతలయ్యపై వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

తొగర్చేడులో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

వెల్దుర్తి,డిసెంబర్28,ప్రభాతవార్త : క్రిష్ణగిరి మరీడలంలోని తొగర్చేడు గ్రామంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వెల్దుర్తి ఏపిజిబి బ్యాంక్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన కళాజాత బృందం సభ్యులు సామాజిక భద్రతపథకాలు,ప్రధానమంత్రి సురక్ష భీమాయోజన,ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన,అటల్ పెన్షన్ యోజన స్కీమ్ గురించి ప్రజలకు వివరించారు.బ్యాంకులో ఖాతా తెరచి నగదు డిపాజిట్ చేసుకోవాలని మేనేజర్ ప్రజలకు సూచించారు.మీ డబ్బుకు బ్యాంక్ భద్రత ఇస్తుందన్నారు.పంటరుణాలు,బంగారురుణాలు,వ్యక్తిగత రుణాలు,తదితర రుణాలు సైతం తమ బ్యాంక్‌లో ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్‌తో పాటు ఫీల్డు ఆఫీసర్ లింగన్న,బిసి వెంకటరాముడు,గ్రామపెద్దలు,కళాజాతబృందం సభ్యులు విజయ్,మేజిషీయన్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– ఎంఎల్‌సి కత్తినరసింహారెడ్డి

వెల్దుర్తి,డిసెంబర్28,ప్రభాతవార్త : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని ఎంఎల్‌సి కత్తినరసింహారెడ్డి అన్నారు.మండలంలోని రామళ్లకోట,ఎస్.బోయినపల్లి గ్రామాల్లో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులతో ఎంఎల్‌సి బుధవారం సమావేశం అయ్యారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.రాబోవు ఎంఎల్‌సి ఎన్నికల్లో మీ అందరి మద్దతును కోరుతున్నానన్నారు.సిట్టింగ్ ఉపాధ్యాయ ఎంఎల్‌సిని మనమంతా గెలిపించుకుందామని ఎస్‌టియు సీనియర్ నాయకులు సి.రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో జరుగుతున్న జలచౌర్యాన్ని అరికట్టండి

– తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి

ఆలూరు,డిసెంబరు 28,ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్రంలో జరుగుతున్న జలచౌర్యాన్ని అరికట్టాలని బళ్లారి జిల్లా తుంగభద్రబోర్డు రైతుసంఘం అధ్యక్షులు పురుషోత్తంగౌడ్‌ను కలిసి విన్నవించినట్లు తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎల్ఎల్‌సి నీటిపై ఆధారపడి ఆలూరు,ఎమ్మిగనూరు, ఆదోని, కోడుమూరు తదితర ప్రాంతాల రైతులు పంటలు సాగు చేస్తున్నారన్నారు. అయితే ఆంధ్రాకు రావాల్సిన నీటివాటాను కర్ణాటక ప్రాంత రైతులు మళ్లించుకుని జలచౌర్యానికి పాల్పడుతున్నారన్నారు. కావున ఆంధ్ర రైతులను దృష్టిలో ఉంచుకుని ఎల్ఎల్‌సికి రావాల్సిన నీటిని సక్రమంగా అందించాలని కోరారు. ఈ విషయంపై బోర్డు అధికారులతో చర్చిస్తానని పురుషోత్తమ్‌గౌడ్ తెలిపినట్లు ఆయన తెలిపారు.

పాఠశాల పరిసరాల్లో పొగాకు బహిష్కరణ

పగిడ్యాల, డిశంబరు 28,ప్రభాతవార్త : పాఠశాల పరిసరాలలో పొగాకు బహిస్కరించాలనీ పగిడ్యాల జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు అన్నారు. ఈ సందర్భంగా అయాన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలలో 100మీటర్ల దూరంగా పొగాకు వినియోగించరాదన్నారు. పగిడ్యాల జెడ్పీపాఠశాలలో బుధవారం విద్యార్థులు దూమపానాన్ని పారదోలాలి,పొగాకును వాడకండి అని విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులచేత ప్రతిజ్ఞన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళల కృషిచేస్తాం

– ఎంపిపి జూటూరు హేమలత

చిప్పగిరి,డిసెంబరు 28,ప్రభాతవార్త : మండలంలోని గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా ఎల్లవేళలా కృషి చేస్తామని ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి నాయకులు జూటూరు మారయ్యలు పేర్కొన్నారు. బుధవారం వారు మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ వైసిపి పార్టీలో ప్రతిఒక్క కార్యకర్తకు న్యాయం జరుగుతుంద న్నారు. వెనుకబడిన ప్రాంతాలలోని గ్రామాలకు అన్నివిధాల అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ముఖ్య ధ్యేయమన్నారు. వాలంటరీ వ్యవస్థ వల్ల అభివృద్ధికి పునాదులు వేయడం జరిగిందని కొనియాడారు. పరిపాలనలో అవకతవకలకు తావులేకుండా ప్రతిలబ్దిదారునికి సంక్షేమ పథకాలు వాలంటరీల ద్వారా అందుతున్నాయన్నారు. దీంతో సిఎం పరిపాలనపై రాష్ట్ర ప్రజలు జేజేలే పలుకుతున్నారన్నారు. వాలంటరీ వ్యవస్థను గ్రామకన్వినర్,మండల కోకన్వినర్‌లతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. మంత్రి గుమ్మనూరు జయరాం ఆద్వర్యంలో మండల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు జగన్‌మోహన్‌రెడ్డిపై బురదజల్లే ప్రయత్నాలు చేసినా 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు.

పారిశుద్ధ్య నివారణకు ప్రజలు సహకరించాలి

– మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్

హొళగుంద,డిసెంబరు 28,ప్రభాతవార్త : హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య నివారణకు ప్రజలు సహకరించాలని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తడి,పొడిచెత్త సేకరణకు ట్రాక్టర్లు,ఆటోలు,ట్రై సైకిళ్లు ప్రతిరోజు వస్తున్నాయన్నారు. అయితే డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు,పేపర్లు ఇతర వస్తువులు నిండిపోతున్నాయన్నారు. కావున గ్రామస్తులు కవర్లు,పేపర్లు,బాటిళ్లను పంచాయతీ ఆటో,ట్రైసైకిళ్లలో వేయాలని కోరారు. అలాగే పారిశుద్ధ్య నివారణకు గ్రామ పంచాయతీ ప్రజలు సహకరించి స్వచ్ఛహొళగుందకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

తుగ్గలి,డిసెంబరు 28,ప్రభాతవార్త : పేదల తలరాత మారాలంటే చదువు అనే ఆస్తి ఉండాలని వైసిపి నాయకుడు పెండేకల్ అట్లా బసిరెడ్డి,సర్పంచ్ లీలావతి,ఎంపిటిసి రంగన్నలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పెండేకల్లు గ్రామంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జగనన్న విద్యాకానుక జగనన్న గోరుముద్ద నాడు-నేడు పనుల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యను ఉన్నతస్థానంలో నిలపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు అందించే చదువులో సమానత్వంగా ఉండాలని అన్నారు. మంచి విద్యావిధానంలోకి పిల్లలు మారుతారని ఆయన అన్నారు. భావితరాల పిల్లల బవిష్యత్తు ఉన్నతంగా తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి కాకుండ ఇష్టపడి చదవాలి

హొళగుంద,డిసెంబరు 28,ప్రభాతవార్త : విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మల్లికార్జునగౌడ్ అన్నారు. బుధవారం 10వ తరగతి ఉర్దూమీడియం చదువుతున్న విద్యార్థులకు మైనార్టీ సంక్షేమ శాఖ వారు అందిస్తున్న పాఠ్యపుస్తకాలను వైసిపి మండల కన్వినర్ షఫీవుల్లా అందచేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్‌ర

గాయపడిన పాపను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్

మహానంది, డిసెంబరు 28, ప్రభాతవార్తః మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన వైసీపీ నంద్యాల జిల్లా సోషల్‌మీడియా కో-కన్వీనర్ జగన్‌కృష్ణ కూతురు గగన ను పరామరి శ్రించేందుకు నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కమార్ యాదవ్ బుధవారం వచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారిని పరామర్శించేందుకు ఎమ్మెల్యే వచ్చినట్లు తెలిపారు. ఈయన వెంట మండల వైసీపీ నాయకులు శరబారెడ్డి, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవర మహోత్సవంలో పాల్గొన్న కెఈ శ్యాంబాబు

మద్దికెర,డిసెంబరు 28,ప్రభాతవార్త : మండల పరిధిలోని అగ్రహారం,పెరవలి గ్రామాల్లో బుధవారం జరిగినటువంటి ఊరు దేవర మహోత్స వములో పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు పాల్గొన్నారు. పలువురు టిడిపి నాయకుల ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. దేవర ఉత్స వాల్లో పాల్గొన్న శ్యాంబాబుకు నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గూడూరు ధనుంజయుడు,ఆవుల పెద్దన్న,రామాంజనేయులు,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పెండేకంటి కిరణ్‌కు మాతృవియోగము - ఓదార్చిన వైసిపి,టిడిపి నాయకులు

కోవెలకుంట్ల,డిశంబరు 28,ప్రభాతవార్త : కోవెలకుంట్ల మాజీ మార్కెట్‌యాడు చైర్మన్ పెండేకంటి కిరణ్‌కుమారుకుతల్లి పెండేకంటి ప్రమీలమ్మ(75) బుదవా రము మృతి చెందారు. పెండేకంటి కుటుంబబు అదినుండి కాంగ్రెస్ పార్టికి విదేయులు కిరణ్‌కుమారు పెద్దతండ్రి పెండేకంటి వెంకటసుబ్బయ్య చాలా సార్లు నంద్యాల యంపిగా విజయసాదించారు.అలాగే కేంద్ర మంత్రిగా గవర్నరుగా కూడా పని చేశారు ప్రమీలమ్మ భర్త పెండేకంటి రఘురామయ్య జీవించి ఉన్నంత కాలము స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డికి వీరాబిమాని చల్లా తెలుగు దేశం పార్టిలోకి వెల్లడముతో కిరన్‌కుమారు కూడా తెలుగు దేశంకు మద్దత్తుపలుకగా అయనకు అపార్టి మార్కెట్ యాడు పదవి ఇచ్చింది. అనంతరము జరిగిన పరిమాణాల వల్ల కిరన్‌కుమారు వైసిపి తీర్థము పుచ్చుకున్నారు. ఇలాంటి తరుణములో పెండేకంటి కిరన్‌కుమారు మీతృవియోగము సంభవించింది. విషయం తెలియగనే బనగానపల్లె మాజీ సర్పంచు బిసి రాజారెడ్డి,అలాగే అవుకు జెటిపిటిసి సభ్యురాలు చల్లా లక్ష్మి సంజామలకు చేరుకుని ప్రమీలహ్మ పార్థివి దేహముపై పుష్పగుచ్చము ఉంచి నివాళ్లు అర్పించారు. అనంతరము కిరన్ కుమారును ఓదార్చారు.

బటన్ నొక్కడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు

కౌతాళం, డిశంబర్28, ప్రభాతవార్త ; సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బటన్ నొక్కడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటపతిరాజు అన్నారు. ఈ మేరకు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటపతిరాజు మరియు కాశీ విశ్వనాథ ఆధ్వర్యంలో బుధవారం కౌతాళంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు టీడీపీ శ్రేణులు వివరించారు. గ్రామంలో ఎక్కడ ఒక్క సిమెంట్ రోడ్డు కానీ, పక్కా ఇల్లు కాని లేదన్నారు. ప్రజలను వైసీపీ ప్రభుత్వం నిలువునా మోసం చేసిందన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దు, రాజబాబు, రామకృష్ణ, కరీంబాషా, టీడీపీ నాయకులలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదర్శపాఠశాల విద్యార్థులు ట్యాబ్‌లు పంపిణీ

పగిడ్యాల, డిశంబరు 28,ప్రభాతవార్త : పగిడ్యాల అదర్శపాఠశాలలో బుధవారం 8వతరగతి చదువుతున్న విద్యార్థులకు బైజుస్ ట్యాబ్ లను ప్రిన్సిపాల్ సుజన పంపిణీ చేశారు. 8వతరగతి చదువుతున్న 82మంది విద్యార్థినీ విద్యార్థులకు, నలుగురు ఉపాధ్యాయులు 4ట్యాబ్ లను ప్రిన్సిపాల్ సుజన అందజేశారు. మండల విద్యాధికారి సుభాన్ పంపిణీ 86బైజుస్ ట్యాబ్‌లను అందజేయడం జరిగిందనీ ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జుమ్మలదిన్నెలో 'ఇదేం ఖర్మ' రాష్ట్రషానికి..

:-బిసి నాయకుల ప్రచారం..

జుమ్మలదిన్నె(కోసిగి), డిసెంబరు 28, ప్రభాతవార్త : కోసిగి మండలంలోని జుమ్మలతిర్నె గ్రామంలో టిడిపి బిసి నాయకుల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంను బుధవారం నిర్వహించారు.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎంఎల్‌సీ బిటి.నాయుడు నేతృత వ్వంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గోతులదొడ్డి ఉలిగయ్య, ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, చింతలగేని నర్సా రెడ్డిల ఆధ్వర్యంలో జుమ్మలదిన్నె గ్రామంలో నిర్వహించారు..ముందుగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని వాటిని నమోదు చేసుకుని పార్టీ అధిష్టానికి తెలియజేస్తామన్నారు.. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి పార్టీని భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు.. ఒక్క ఛాన్సు పేరుతో జగన్‌మోహన్‌రెడ్డి గద్దెను ఎక్కి ఇప్పుడు ప్రజలతో ఆటాడుతున్నాడని ఆరోపించారు.. సామాజిక పింఛన్లు అమలు చేసిన ఘనత చంద్రబాబుదేనని, అయితే ఇప్పుడు వృద్ధులకు ఇస్తున్న పింఛన్లపై కోతలు విధిస్తూ వారిని రోడ్లపాలు చేస్తున్నాడని విమర్శించారు.. రాష్ట్రంలోని పేదలందరికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే టిడిపినే గెలిపించాలన్నారు..రానున్న ఎన్నికల్లో బిసి సమాజిక వర్గానికే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరు దీనిని గుర్తించి టిడిపినే గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు - ఎమ్మెల్యే శిల్పా

వెలుగోడు,డిసెంబర్ 28,ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యా విధానంలో విప్ల వాత్మక మార్పులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని అందులో భాగంగానే నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మారాయని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండలంలోని వెలుగోడు, రేగడగూడూరు,వేల్పనూరు, అబ్దుల్లాపురం, మోత్కూరు, గుంతకందాల విద్యార్థులతో పాటు మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు జగన్‌మోహాన్‌రెడ్డి ప్రభుత్వం ట్యాబులు పంపిణి చేయడంతో విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చి విద్యార్థులను ఉన్నత స్థాయి విద్యను అభ్యసించేలా సి.యం.చర్యలు చేపట్టారన్నారు. విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎం.పి.పి.లాలం రమేష్, వెలుగోడు గ్రామ సర్పంచ్ వేల్పుల జైపాల్, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, జడ్పీటిసి కో-ఆప్సన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, యం.పి.డి.ఓ. అమానుల్లా, ఎం.ఇ.ఓ.బ్రహ్మంనాయక్, ఇన్‌చార్జ్ హెచ్.ఎం. కె.వి.రమణాచారి, వైకాపా నాయకులు వెంకట్రామిరెడ్డి, దేశం తిరుపంరెడ్డి, రాంమోహాన్‌రెడ్డి, నసీరుద్దీన్, ఏసురత్నం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సి.లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

'విద్యాభివృద్ధికి రూ.54వేల కోట్లు ఖర్చు '

- దేశ చరిత్రలో ఇది అత్యధికం - ఎమ్మెల్యే కాటసాని'

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని

కొలిమిగుండ్ల, డిసెంబరు 28, ప్రభాతవార్త : రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం రూ.54వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత దేశ చరిత్రలో మన రాష్ట్రానికి మాత్రమే దక్కిందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మండల విధ్యాధికారి జిలానీ భాషా ఆధ్వర్యంలో ఇంచార్జి హెచ్ఎం వైవిఎస్.నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ముఖ్యథిధిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ఉన్నతపాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 542మంది విద్యార్థులకు, 66మంది ఉపాధ్యాయులకు వారు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని పెర్కొన్నారు. పాదయాత్రలో తల్లిదండ్రులకు మీ పిల్లల భద్రత నాది అని ఇచ్చిన హామీ మేరకు దేశ చరిత్రలోనే విద్య కోసం 54వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదని పెర్కొన్నారు. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన, విద్యావసతి, నాడు-నేడు తదితర అనేక పథకాలు తీసుకవచ్చి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని పెర్కొన్నారు. కోర్పోరేట్ పాఠశాలలకు ధీటుగా వసతులతో పాటు, విద్య కూడా వుండాలన్న ఉద్దేశ్యంతో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం జరిగిందని పెర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి సిబిఎస్ సిలబస్ ప్రవేశపెట్టడం జరుగుతుందని వారు పెర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున మంచి చేస్తుంటే ప్రతి పక్ష నాయకులు దీన్ని కూడా రాజకీయం చేస్తున్నారని, ఇంగ్లీష్ మీడియం వద్దు అంటున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు రాక్షసుల మాదిరి తయ్యారయ్యారని ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్ ఆరోపించారు. విద్యార్థులు ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకొని, మరింత ప్రగతి సాధించి, తల్లిదండ్రులకు, గ్రామానికి, మండలానికి, రాష్ట్రానికి మంచిపేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, వైసీపీ నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, లాయర్ మహేశ్వరరెడ్డి, నందిపాడు గుర్విరెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, మీర్జాపురం బాలహుశేనినాయుడు, ఎర్రగుడి వెంకటేశ్వరరెడ్డి, కంబగిరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి..

ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్

విద్యార్థులకు ట్యాబులు అందజేసిన ఎమ్మెల్యే జె.సుధాకర్ తదితరులు

కర్నూలు రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యనభ్యశించి దేశాభివృద్ధికి పాడుపడాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ విద్యార్థులకుసూచించారు. బుధవారం కర్నూలు మండలం గార్గేయాపురంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపుడు నేను కూడా మీ లాగే ప్రభుత్వ పాఠశాలలోచదువుకున్నానన్నారు. కరోనా సమయంలో విద్యార్థులుర ఎంతో నష్టపోయారని,అప్పుడు ప్రైవేట్ పాఠశాలలో అన్‌లైన్‌లో క్లాసులు నిర్వహించలేకపోమని, దీనినిపరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కష్టకాలంలో విద్యార్థులకు ఇంటి వద్దేఆన్‌లైన్ పాఠాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవిద్యార్థులకు బల్లలు, చక్కటి లైట్లు, ఫ్యాన్లు, యూనిఫామ్స్, బుక్స్, బ్యాకులు,షూస్ అందిస్తున్నారని, బాగా చదువుకోవాలన్నారు. అనంతరంగ్రామ వైసిపి నాయకులు ఏసేపు మాట్లాడుతూ గతంలో తాము చదివేటప్పుడుఇన్ని సౌకర్యాలు ఉండేవి కావని, ఇప్పుడు ప్రభుత్వం పేద విద్యార్థుల కోసంకార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యానందించేందుకు సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు.ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ మాట్లాడుతూ పాఠశాలలో 96 మంది 8వ తరగతివిద్యార్థులకు రూ.15000 విలువ చేసే బైజూస్ ట్యాబ్లు అందజేశారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నెహెమ్యా, గార్గేయాపురం వైసిపి నాయకులు ఆర్.ఏసేపు, సురేష్, నందనపల్లి వెంకటేశ్వర్లు, శివరామాపురం దిగువపాడు దస్తగిరి, ఎంపిటిసి మల్లె శివుడు,ఉపాధ్యాయులు పవనపుత్రారెడ్డి, ఎస్ఐ, విఆర్ఓలు సచివాలయ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

మీడియా అక్రిడిటేషన్లు రెన్యువల్

కర్నూలు, డిసెంబర్ 28, ప్రభాతవార్త : 2021-22 సంవత్సరాలకు సంబంధించి మంజూరు అయిన అక్రిడిటేషన్లు 3 నెలల పాటు (2023 జనవరి 1 నుండి 2023 మార్చి 31 వరకు) రెన్యువల్ చేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సూనర్ వారు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల్లో ప్రస్తుతం పనిచేస్తున్న అక్రిడిటేటెడ్ పాత్రికేయుల జాబితాను సంబంధిత ఆర్గనైజేషన్ల హెడ్ నుంచి తీసుకొని అక్రిడిటేషన్లు రెన్యువల్ చేయవలసిందిగా కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయా సంస్థల బ్యూరోలు/ స్టాఫ్ రిపోర్టర్లు వారికి సంబంధించిన పత్రిక /ఛానళ్లలో ప్రస్తుతం పని చేస్తున్న పాత్రికేయుల జాబితాను కర్నూలు సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో రెండు రోజుల్లోపు అందజేయాలని సూచించారు. తదుపరి ఆ జాబితా మేరకు రెన్యువల్ స్టిక్కర్లు అందజేయనున్నారు.

రేపటి భవిష్యత్తుకు పునాదులు నేటి విద్యార్థులు : ఎంపీ, ఎమ్మెల్యే

నంద్యాల విద్య, డిసెంబరు 28, ప్రభాతవార్తః నూతన విద్యావిధానంలో భాగంగా విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు వారు అధునిక పరిజ్ఞానంతో విద్యను అవలీలగా అర్థం చేసుకునేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఈ ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం గోస్పాడు మోడల్‌స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి భవిష్యత్తుకు విద్యార్థులే పునాదులని వారు ఉన్నత విద్యావంతులు కావడానికి నూతన టెక్నాలజి ఉపయోగించుకొని భవిష్యత్తులో మంచి జ్ఞానాన్ని సంపాదించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు అకాంక్షించారు. 524 మంది విద్యార్థులు ట్యాబ్‌లను పంపజిణి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కో-అర్డినేటర్ పిపి మధుసూదన్‌రెడ్డి, ఎంపిపి అర్థర్ సైమన్, వైస్ ఎంపిపి జనార్ధన్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ముక్కమల్ల ప్రహ్లాదరెడ్డి, ఎంపిడిఓ సుగుణ శ్రీ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఇఓ అబ్దుల్ కరీంతో పాటు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులు సమాజానికి నాంది...

- సంక్షేమానికి లోటు లేదు ; ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

కౌతాళం, డిశంబర్28, ప్రభాతవార్త ; నేటి విద్యార్థులు సమాజానికి నాంది అని ప్రభుత్వ సంక్షేమానికి ఏ లోటు లేదని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రమైన కౌతాళంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే చేతులమీదుగా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పథకాలు అమలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో విద్యార్థులకు సముచిత స్థానం ఏర్పాటు చేసిందన్నారు. అలాగే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు రావాలన్న ఆకాంక్షతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఏర్పడాలని ముఖ్య ఉద్దేశ్యంతో విద్యార్థులకు ట్యాబ్‌లను ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన్పరరతి యొక్క వెసులుబాటును విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చక్కగా చదువుకుని మండలానికి మంచిపేరు తేవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు కౌతాళం, చూడి, కామవరం, హాల్వి గ్రామాల్లో చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశరు. ఈ కార్యక్రమంలో జెడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ వడ్డే రాముడు, ఉరుకుంద ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజుగౌడ్, జెడ్పీటీసీ ప్రియదర్శిని, ఎంపీపీ అమరేశప్ప, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, సర్పంచ్ పాల్ దినకర్, మాజీ సర్పంచ్ అవతారం, ఉప సర్పంచ్ తిక్కయ్య, దేశాయ్, ప్రహ్లాద ఆచారి, మాజీ జెడ్పీటీసీ దాట్ల కృష్ణంరాజు, గురునాథ్ రెడ్డి, ఏకాంబరెడ్డి, సుబ్బరాజు, గురురెడ్డి, బసవరాజ్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఆర్ఐ రాజశేఖర్, ఎస్ఐ, మరియు టీచర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధుల పట్లనిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

హొళగుంద,డిసెంబరు 28,ప్రభాతవార్త : అధికారుల విధుల పట్లనిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్,డిప్యూటీ తహశీ ల్దార్, ఆర్ఐ,విఆర్ఓ,సర్వేయర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూసర్వేను ప్రతిఒక్క అధికారి పకడ్బందీగా నిర్వహించాల న్నారు. అంతకుముందు మండల పరిధిలోని దేవరగట్టులో శ్రీ మాలమల్లే శ్వర స్వామి ఆవరణలో టూరిజం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విలేకర్లు హొళగుంద తహశీల్దార్ కార్యాలయంలో దళారుల వ్యవస్థను అరికట్టాలని సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ అవకతవకలకు పాల్ప డ్డాడని ఆయనతోనే ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారని సబ్‌కలెక్టర్‌కు తెలియజే శారు. స్పందించిన సబ్ కలెక్టర్ కంప్యూటర్ ఆపరేటర్‌పై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొ న్నారు. అలాగే ఏదైనా చెప్పాలంటే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని సబ్‌కలెక్టర్ విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హుసేన్‌సాబ్, డిప్యూటీ తహశీల్దార్ దీప,ఆర్ఐదినోజ్ రాజశేఖరన్,సర్వేయర్ శ్రీనివాసులు, విఆర్ఓ హనుమంతు,ప్రహ్లాద్,దామోదర్,పద్మ,భోజ పాల్గొన్నారు.

కోటి రూపాయల విలువతో 3 అక్వాహాబ్ ఏర్పాటు

నంద్యాల, డిసెంబరు 28, ప్రభాతవార్తః జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధికి పరుగులు పెట్టించేందుకు ప్రత్యే కంగా చర్యలు తీసుకుంటున్నట్లు అందులో భాగంగా ప్రధానమంత్రి మత స్యసంపద, డొమెస్టిక్ మార్కెటింగ్ లబ్దిదారులను గుర్తించి యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన రూ.10 లక్షల విలువైన 26 డెలిసియస్ రెస్టారెంట్లు, రూ.20 లక్షల విలువగల 7 సూపర్ రెస్టారెంట్‌లు, రూ.50 లక్షల విలువగల 2 లాంజ్ రెస్టారెంట్లు, కోటి రూపాయల విలువతో 3 అక్వాహాబ్‌ల ఏర్పాటుకు లబ్దిదారులను గుర్తించాలన్నారు. జనరల్ క్యాటగిరి కింద 40 శాతం సబ్సిడితో మహిళలు, షెడ్యూల్ కులాల వారికి 60 శాతం సబ్సిడితో యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. చికెన్, మటన్ కంటే, చేపలు, రొయ్యలు ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిందని గుర్తించాలన్నారు. ఔత్సాహికులకు యూనిట్‌లను ఏర్పాటుకు అధికారులు చొరవతీసుకోవాలని అదేశించారు. సమావేశంలో మత్స్యశాఖ జేడి రాఘవరెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మెప్మా పిడి, మార్కెంటింగ్ ఎడి, ఇండస్ట్రీయల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనంలోకి .. మళ్లీ మాజీ ఎమ్మెల్యే మురళీక్రిష్ణ

- జెండాలో జగనన్న ఫోటో ఒక్కటే.. - నాడు మఖం చాటావు.... నేడు ప్రత్యక్షం - జనం..మాట...!

కోడుమూరు,డిసెంబర్ 28, (ప్రభాతవార్త) ః మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీక్రిష్ణ గత దశాబ్దకాలం పైబడిన తరువాత మళ్లీ జనంలోకి వచ్చారు. ఎంతో కాలం నుంచి జనంలోకి రాని ఆ నేత నేడు మళ్లీ జనంలోకి రావడంతో ఆయా రాజకీయ పార్టీల నేతలకు దృష్టిని మరిపింపజేశారని తెలుస్తోంది. స్థబ్దతగా ఉన్న ఆ నేత నేడు మళ్లీ రాజకీయ అరంగ్రేటం చేస్తున్నారేమో అన్న సందేహాలు పలువురికి చర్చనీయాంశంగా మారింది. ఇందులో భాగమే ఇటీవల కోడుమూరు నియోజకవర్గంలోకి ఎంతో ఆర్భాటం చేసుకుంటూ జనముందు ప్రత్యక్షం అయ్యా రు. నాడు జనాలకు మఖం చాటిన నేత నేడు మళ్లీ జనముందు రావడంతో నియోజకవర్గ ప్రజలు పెదవిరుస్తున్నారు. గతంలో ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఐదేళ్ల ప్రాతినిధ్యం వహించినా .., ఆ పాలనలో ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలు నేటి వరకు కూడా అవి పరిష్కారం కాక నీటి మూటలుగా మిగిలిపోయావన్న విషయంపై ఇక్కడి జనం ప్రశ్నిస్తున్నారు. నాటి ఎన్నికల ప్రచారంలో కోడుమూరుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతో పాటు ఇక్కడి ప్రజలకు శాస్వత మంచి నీటి ఎద్దటి పరిష్కారంకై గాజులదిన్నే ప్రాజెక్టు నుంచి కోడుమూరు హంద్రీ నది వరకు పైపు లైను ద్వారా నీటి మళ్లింపు చేస్తావని హామీచ్చావు. అంతే గాక రైతులు పండించిన దిగుబడులు ఇక్కడే విక్రియించేందుకు మర్కెట్ యార్డు సౌకర్యాలు మెరుగుపరుస్తారని హామీలు న్నాయి. ఇలా ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంకా జనం మరవలేదు. అయితే నేడు మళ్లీ నియోజకవర్గ ప్రజల ముంగిట కనపడడంతో ఈ సారి జరిగే ఎన్నికలకు రెడీ అవుతున్నారేమో అన్న సందేహాలు వినిపిస్తు న్నాయి. అందకేనేమో ఇటీ వల కోడుమూరు నియోజకవర్గంలోని సి.బెళగల్‌లో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్ర మానికి వచ్చే ముందు గూడూరు మండలం కె.నా గలాపురం గ్రామం మీదుగా బెళగల్‌కు తన అనుచర గణంతో ఎంతో ఆరా ఘటంగా వైకాపా జెండాలతో బయ ల్దేరి ఎంతో హల్‌చల్ చేశారు. ఈ పర్యటనలన్నీ ఏ ఒక్క మీడియాలోను రాలేదు. అంతా ఆ కార్యక్రమాలన్నీ సామా

సాంకేతిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్

విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేస్తున్న ఎంఎల్ఏ

పాములపాడు,డిసెంబరు28,ప్రభాతవార్త : ఉన్నత విద్యలో రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సాంకేతికవిద్యను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఎంఎల్ఏ తొగూరుఆర్థర్ విద్యార్థినీవిద్యార్థులకు సూచించారు. నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం అందచేసిన బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని మండలకేంద్రమైన పాములపాడులోని ఏపిమోడల్‌స్కూల్‌లో ప్రారంభించారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర విభజన వల్ల రాష్ట్రం అన్నిరగాల్లో వెనకబడిపోయిన రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మహన్‌రెడ్డి విద్యకు,ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన లబ్ధిదారులకు వినూత్న రీతిలో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపొయ్యారని కొనియాడారు.విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో కంప్యూటర్ ట్యాబ్‌ల ద్వారా నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ఉచితంగా విద్యను అందిస్తు న్నట్లు తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఎంఎల్ఏ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తహసిల్దార్ రత్నరాధిక,ఎంపిడివో సుమిత్రమ్మ,ఎంఇవోలు బాలాజినాయక్, శ్రీరాములు,సుభాన్,మౌలాలి,ఫైజున్నిసా,ఏపి మోడల్‌స్కూల్ ప్రిన్స్‌పాల్ రవీంద్ర,సర్పంచ్ భాగ్యమ్మ,వైకాపా నాయకులు వైస్ ఎంపిపి బండ్లమూరి వెంకటేశ్వర్లు,రామలింగేశ్వరరెడ్డి, కో-ఆప్టెడ్ ఎంబరు మురుజావలి,సర్పంచులు మౌలాలి, వరప్రసాదరావు,విద్యార్థి కమిటి చైర్మన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసును చేధించిన ఆదోని వన్‌టౌన్ పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న వన్‌టౌన్ సీఐ విక్రమ్‌సింహా

ఆదోని టౌన్, డిశంబర్28, ప్రభాతవార్త ; 22 బంగారు చైనులను దొంగలించి పారిపోయిన ఓ దొంగను బుధవారం అదుపులోకి తీసుకుని రికవరీ చేసినట్లు ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమ్‌సింహా తెలిపారు. చోరీకి గల వివరాలను, నిందితుడి వివరాలను సీఐ మీడియాకు వివరించారు. ఆదోని వన్‌టౌన్ పరిధిలోని షరాఫ్ బజార్‌లో గల సోనిదయాల్ జ్యూవెలరీ దుకాణంలో ఈ యేడాది జూలై 22వ తేదీన ఓ గుర్తు తెలియని వ్యక్తి మాస్కు వేసుకుని షాపులోనికి ఒక కొనుగోలుదారుడిగా వచ్చి షాపు యొక్క యజమాని కళ్లు గప్పి దుకాణంలోని టేబుల్ మీద ఉంచిన 22 బంగారు చైనులు సుమారు 250 గ్రాములు కలిగిన ఒక డబ్బాను తన షర్ట్ లోపల దాచుకుని దొంగతనం చేశాడు. షాపు యొక్క యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపటట్గఆ తమ సిబ్బందితో ముద్దాయి ఆచూకీ కోసం పలుచోట్ల గాలించి చివరకు బుధవారం ఉదయం 11 గంటల సమయంలో బళ్లారి టౌన్‌కు సమీపంలోని సంగనకల్లు గ్రామంలో నివాసముండే జి.మహేష అనే ముద్దాయిని అరెస్టు చేసి అతని నివాసం నుంచి 250 గ్రాముల తూకం గల 22 బంగారు చైనులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సదరు బంగారు చైనుల విలువ సుమారు రూ.9.50 లక్షలుగా ఉందని చెప్పారు. కేసును చేధించిన పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు.

ఫించన్లు తోలగించడం సిగ్గు చేటు..మాజీ కౌన్సిలర్ దయాసాగర్

- మునిసిపల్ అధికారుల తీరుపై వైసిపి కౌన్సిలర్ ఆగ్రహం

ఎమ్మిగనూరు ,డిసెంబర్28 ప్రభాతవార్త: అనేక రకాల పన్నుల పేర్లతో ప్రజల నుండి వసూలు చేస్తున్న మునిసిపాలిటీలో వీధిలైట్లకు నిధులు లేవని చెప్పటం దారుణమని వైసిపి కౌన్సిలర్ కాసింబేగ్ ఆవేదన వ్యక్తం చేశారు. మునిసిపల్ కార్యాలయంలో బుధవారం మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కె.ఎస్.రఘు అధ్వర్యంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో వివిధ కారణాలు చూపి ఫించన్లు తొలగించడం పై టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా కౌన్సిల్ సమావేశంలో వైసిపి కౌన్సిలర్ కాసింబేగ్ మాట్లాడుతూ ప్రజల నుండి అనేక రకాల పన్నుల పేర్లతో వసూలు చేస్తున్న మునిసిపాలిటీలో వీధిలైట్లు వేయటానికి నిధులు లేవని మునిసిపల్ సిబ్బంది చెప్పటం చాలా దారుణం అని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సమాదానంగా మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ మునిసిపాలిటీలో వీధిలైట్లు కొరత ఉన్న మాట వాస్తవమేనని ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సంధర్భంగా అన్నిచోట్ల మరో ఐదు రోజులలో వీధిలైట్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని బదులిచ్చారు. ఇందులో భాగంగా టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు మునిసిపాలిటీ పరిధిలో 974 ఫించన్లు వెరిఫికేషన్ పేరుతో తొలగించారని అందులో వృద్దులు, వితంతువులు, వికలాంగులు అధిక శాతం ఉన్నారని వివిధ కారణాలతో ఫించన్లు తొలగించడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు బిల్లు ఎక్కువ వస్తుందని, ఇంటి స్థలం ఎక్కువగా ఉందని ఇలా వివిధ కారణాలు చూపుతూ ఫించన్లు తొలగిస్తూ లబ్దిదారులకు కడుపుకోత మిగులుస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రశ్నకు బదులుగా మునిసిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ తొలగించిన ఈ ఫించన్లు వెరిఫికేషన్ చేసి పునర్దరిస్తామని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందని తెలియచేశారు. కౌన్సిల్ అనంతరం ఫించన్ తొలగించిన వృద్దురాలితో కలసి దయాసాగర్, రాందాస్ గౌడ్‌లు ముసిపల్ కార్యాలయం నందు బైఠాయించి ప్లకార్డులతో నిరసన తెలిపారు.

అన్ని జిల్లాల తీరు ఒకటైతే కర్నూలు జిల్లా తీరు మరొకటి

- ఇసిజి నియామకాల్లో డిఎంఅండ్‌హెచ్‌ఓ తీరు అయోమయం

కర్నూలు బ్యూరో,డిసెంబరు 28,ప్రభాతవార్త : అందరిదీ ఒకదారైతే ఉలిపిరి కట్టెది మరోదారి అన్నట్లు కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తీరు అలా ఉంది. రాష్ట్రమంతా ఇసిజి సర్టిఫికేట్, బిఎస్‌సి పారామెడికల్‌లో సివిటి చేసిన వారిని సైతం ఇసిజి టెక్నీషియన్ ఉద్యోగాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ లు నిర్వహించారు. కర్నూలు జిల్లా అధికారులు మాత్రం ఇసిజి టెక్నీషియన్ 2సం॥ల డిప్లమా చేసిన వారికి మాత్రమే ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఇసిజి సర్టిఫికేట్ ఉన్నవారు, బిఎస్‌సి పారామెడికల్ పూర్తి చేసిన వారు తమకు కూడా ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యాలయం ముందు కూచొని ఎదురుచూశారు. డిప్లమా వారికి మాత్రమే ఇంటర్వ్యూ లు నిర్వహించి అధికారులు వారికి లేదని చెప్పడంతో జిల్లా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిగ్రీ చదువుకోవడమే మేము చేసిన పాపమా అని బిఎస్‌సి పారామెడికల్ పూర్తి చేసిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిప్లమా వారికే ఇంటర్వ్యూలు

అన్నప్పుడు మా దరఖాస్తును ఎందుకు తీసుకున్నారని దరఖాస్తు చేసుకునేటప్పుడే చెప్పి ఉంటే సాయంత్రం వరకు వేచి ఉండేవారం కాదని అన్నారు. ఇక ఇసిజి సర్టిఫికేట్ ఉన్న వారు మా సర్టిఫికేట్ కోర్సు పనికి రాదా అని అధికారులపై మండిపడ్డారు. కోర్టులో కేసు పెండింగులో ఉన్నప్పుడు ఇంటర్వ్యూలు ఎలా నిర్వహిస్తారని అందరికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం

విద్యార్థులకు ల్యాబ్‌ట్యాప్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే

నంద్యాల క్రైం, డిసెంబరు 28, ప్రభాతవార్తః విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న 2022 మంది విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ఉన్న ల్యాబ్‌ట్యాప్‌లను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అంటే చిన్నచూపే కాకుండా ఉన్నతమైన చూపుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమన్నారు. ఆ సంకల్ప నిర్ణయంతోనే ఆంధ్రప్రదేశ్ డిజిటల్ విప్లవాత్మకానికి నాంది పలికారన్నారు. నిరుపేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి ముందు చూపుతో విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. నాడు నేడు పథకం ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాలల రూపురేఖలు మార్చివేశారని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే నంద్యాల మున్సిపాలిటి పరిధిలో ఉన్న స్కూల్స్‌కు ల్యాబ్‌ట్యాప్‌లు అందించడం జరిగిందన్నారు. తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జడ్పీటిసి గోకుల్ కృష్ణారెడ్డి, రాష్ట్ర దృశ్యకలల డైరెక్టరు సునీత అమృతరాజ్, ఎపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, డిఇఓ అనురాధ, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీదర్, ఎంఇఓ బ్రహ్మనాయక్, ఎంఆర్‌ఓ శ్రీనివాసులు, వైసీపీ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, వైసీపీవార్డు ఇన్‌చార్జీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలి

- సంక్షేమ పథకాల అమలు తీరుపై విచారణ
- గడప-గడపకు మన ప్రభుత్వంలో ఎంఎల్ఏ

రచ్చుమర్రి(మంత్రాలయం),డిసెంబర్ 28,ప్రభాతవార్త: మంత్రాలయ ం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలనుఅందించాలని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఉద్యోగులను ఆదేశించారు.బుధవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వంకార్యక్రమం ప్రదీప్‌రెడ్డితో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందిస్తామన్న ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు సుమారు 98 శాతం పథకాలను ప్రజలకు అందించామన్నారు.గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అంతకుముందు ఎంఎల్ఏకు స్థానిక నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.గ్రామంలో ఉన్న అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ

చేశారు.పిల్లలకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని టీచర్లను కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,జడ్‌పిటిసి గోవిందమ్మ,మాజీ వైస్ ఎంపిపి వెంకోబ,తహశిల్దార్ చంద్రశేఖర్,ఎంపిడిఓ ప్రభావతి,పిఆర్‌డిఈ అశ్వత్థామ,ఏఈ నరసింహులు,ఏఓ గణేష్,నాయకులు రోగప్ప,విజయ్‌కుమార్,బొజ్జప్ప,రవిరెడ్డి,రాము,డీలర్ నగర్ల నాగేష్,పెద్దయ్య,మజ్జిగ శ్రీనివాసులు,కోసిగి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం రవాణపై సిఐ ఉక్కుపాదం

- లక్షల రూపాయల మద్యం, వాహనాలు సీజ్

ఎమ్మిగనూరు క్రైం,డిసెంబర్28 ప్రభాతవార్త: చట్టానికి, న్యాయానికి కనిపించే మూడు సింహాలు అయితే..కనిపించని నాలుగోవ సింహమే పోలీస్.. అని పోలిస్ స్టోరీ సినిమాలో సాయి కుమార్ చెప్పిన డైలాగ్ వింటే పలువురు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అచ్చం అదే తరహాలో మన ఎమ్మిగనూరు స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో సిఐగా విధులు నిర్వహిస్తున్న జయరాం నాయుడు అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపి అక్రమ మద్యం రవాణ, బెల్టుషాపుల నిర్వాహకుల గుండెల్లో రైళ్లు పరిగెతిస్తూ అధికారుల కళ్లు కప్పి కారులో దాదాపు 19 బాక్సుల మద్యం తీసుకువస్తున్న సమాచారాన్ని తెలుసుకొని ఎంతో చాకచక్యంగా లక్షల రూపాయలు విలువ చేసే అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. ఎమ్మిగనూరుకు సిఐ గా భాద్యలు చేపట్టి నుండి ఎక్కడా రాజీ పడకుండా అక్రమ మద్ య ం రవాణాకు కళ్లెం వేశారు. దాదాపు ఎమ్మిగనూరు నియోజక వర్గంలో అక్రమ మద్యం అమ్మకాలు తగ్గుముఖం పట్టినట్లు సమాచారం. బెల్టుషాపులపై నిఘా ఉంచి ఎప్పటికప్పుడు దాడులు చేస్తూ వారిని రిమాండ్‌కు పంపుతున్న తీరుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సెబ్ సిఐ జయరాం నాయడు తెలిపిన వివరాల మేరకు జాయింట్ డైరెక్టర్, స్పెషట్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో కృష్ణకాంత్ పటిల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మండల పరిధిలోని మాలపల్లి నుండి ఎమ్మిగనూరు రోడ్డులోని ఎస్సార్ పెట్రోల్ బంక్ నుండి 100 మీటర్ల దూరంలో గల ఇటుకల బట్టి యొక్క మెటల్ రోడ్డు వద్ద కరూ ్నలు డిటిఎఫ్ తో కలసి వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక కారులో 19 కర్ణాటక బాక్సులలో 1824 ప్యాకెట్లు(90ఎంఎల్) ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ బెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ దాదాపు రూ.95 వేలు ఉంటుందని తెలిపారు. అక్రమ మద్యం రవాణాలో ముద్దాయిలు రమేష్, నాగరాజు, హనుమంతు నారబండి గ్రామం నాగరాజు బార్ ఆండ్ రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడు అరెస్ట్ చేయవల్సి ఉంది. బోయ మధు అలియాస్ మధు స్వామి వాల్మీకి నగర్, ఆదోని మద్యం తీసుకున్న వ్యక్తి అరెస్ట్ చేయాల్సి ఉందని తెలిపారు. అదేవిధంగా వైట్ కలర్ మారుతీ సుజూకి స్విఫ్ట్ డిజైర్ రెజిడ్ ను సీజ్ చేసి క్రైం నంబర్ 307-2022 కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు స్వామినాథన్, సోమశేఖర్ రావు, హెడ్‌కానిస్టేబుల్స్ వెంకటరాముడు, చంద్రమౌళి, రబ్బానీ, గోపాల్,లింగప్రసాద్, అశ్వర రెడ్డి, కానిస్టేబుల్స్ రామచంద్రుడు, శంకర్ నాయక్, కరుణాకర్, నరసింహరెడ్డి, రాధమ్మ, చంద్రన్నలు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీదేవి

పత్తికొండ,డిసెంబర్28,ప్రభాతవార్త: పత్తికొండ మండలం చిన్నహుళ్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సౌలభ్యం కోసం గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు సచివాలయ్య వ్యవస్థను సీఎం తీసుకువచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్,సర్పంచ్ కేశవరెడ్డి,ఎంపిటిసి కోలంట్ల విజయలక్ష్మి పాల్గొన్నారు.అనంతరం చిన్నహుళ్తి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీదేవి నిర్వహించారు.గ్రామంలో సీసీ రోడ్లు,డ్రైనేజీ సక్రమంగా లేవని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.కొంత మంది లబ్దిదారులకు ఇళ్లులేవని ఇళ్లలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు.మా ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేసు ్తందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుప్రసాద్,ఎంపిడివో పార్థసారథి,ఈవోఆర్డీ శ్రీకాంత్ చౌదరి,వైసీపీ నాయకులు కారం నాగరాజు,కోలంట్ల నాగరాజు, కోతిరాళ్ల సర్పంచ్ ఆంజనేయ,చక్రాల సర్పంచ్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పంట పాడైపోతుంది సారూ.....

- పొలాన్ని పరిశీలించిన వ్యవసాయ సహాయకురాలు

మిడుతూరు, డిశంబర్28, ప్రభాతవార్త ; సారూ పొలంలో శనగ పంటను ఆశించిన పురుగును అదుపులోకి తేవడానికి వాడిన మందులు పనిచేయడంలేదని నమ్మించి మందు కట్ట పెట్టారని ఈ విషయాన్ని వ్యవసాయ అధికారులు స్పందించి ఆదుకోవాలని రైతు రవీంద్రారెడ్డి కోరారు. మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన రైతు రవీంద్రారెడ్డి తన పదహారు ఎకరాల పొలంలో శనగ పంట సాగుచేశాడు. ఆ పంటకు విపరీతంగా పురుగు ఆశించి నాశనం చేస్తున్న విషయాన్ని గుర్తించిన రైతు నందికొట్కూరు పట్టణానికి చెందిన మందులషాపులో స్ప్రే మందుకొనుగోలు చేసి పంటకు పిచికారి చేయగా పురుగు అదుపులోకి రాలేదు. ఈంతో ఈ విషయాన్ని రైతు దుకాణం యజమాని దృష్టికి తీసుకెళ్లగా మరో మందు వాడాలని ఉచిత సలహా ఇచ్చాడు. ఇప్పటికే అందుకు కూలీలకు పెట్టిన పెట్టుబడి తడిసి మోపెడు కావడం, మరోవైపు అల్లకల్లోల వాతావరణానికి పంటలు దిగుబడి రాకపోవడం వల్ల రైతు ఈ సమస్యను వ్యవసాయ అధికారి పీరునాయక్ దృష్టికి తీసుకెళ్లాడు. సార్ నేను నందికొట్కూరు నుంచి శనగ పంటకు ఆశించే పురుగును అదుపులోకి తేవడానికి దుకాణంలో మందు తీసుకొచ్చినా అది పనిచేయడంలేదని ఆ మందు నాణ్యతలేనిదిగా అనుమానం కలుగుతుందని, దీనిపై మీరు వెంటనే తనిఖఖ చేసి చర్య తీసుకోవాలని రైతు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఇలాంటి పనిచేయని మందులు కట్టిపెడితే ఆర్థికంగా మరింత దెబ్బతింటామని వెంటనే పంటను తాను వాడిన మందును పరిశీలించాలని రైతు ఏఓతో మొరపెట్టుకున్నాడు. ఈ విషయంపై ఏఓ మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణం తన పరిధిలోకి రాదని, అక్కడికి వెళ్లి తనికీచేసే అధికారం తను లేదన్నారు. కానీ వ్యవసాయ అధికారులను పొలానికి పంపి పరిశీలించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే వ్యవసాయ సహాయకురాలు చంద్రకళ పొలానికి వెళ్లి శనగ పంటకు పట్టిన పురుగును పరిశీలించి సమాచారాన్ని ఏఓకు అందజేస్తామన్నారు. సంబంధాలు పరిశీలించి దుకాణదారులు తనకు విక్రయించిన మందును పరిశీలించి న్యాయం చేయాలని, ఇప్పటికే వాతావరణ ప్రభావం గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతునాన్నమని, ఈ మసస్యపై నిర్లక్ష్యం వహిస్తే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని రైతులు తెలిపాడు.

ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన ఎంఎల్ఏ శిల్పాచక్రపాణిరెడ్డి

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంఎల్ఏ శిల్పా

వెలుగోడు,డిసెంబరు28,ప్రభాతవార్త : పట్టణంలోని సిపినగర్ ఉర్దూపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న యస్ నూర్‌అహ్మద్‌కు రాష్ట్రప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును ప్రధానం చేసింది.బుధవారం పాఠశాలకు విచ్చేసిన ఎంఎల్ఏ శిల్పాచక్రపాణిరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుగ్రహీత యస్ నూర్‌అహ్మద్‌ను సన్మానించి ప్రధానోపాధ్యాయుడి సేవలను కొనియాడారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యారంగానికి అధికప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయుడు కావాలని ఎంఎల్ఏ పిలుపునిచ్చారు.కార్ య్రక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శిల్పాభునేశ్వరరెడ్డి,సర ్పంచ్ వేల్పుల జైపాల్,ఎంపిపి లాలం రమేష్,వైకాపా నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి,తిరుపంరెడ్డి,కో-ఆప్టెడ్ మెంబర్ సయ్యద్ సులేమాన్,ఇలియాస్‌ఖాన్,బషీర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

పోర్టిఫైడ్ బియ్యంపై ఎలాంటి అపోహాలు వద్దు : జాయింట్ కలెక్టరు

జాయింట్ కలెక్టరు నిశాంతి

నంద్యాల, డిసెంబరు 28, ప్రభాతవార్తః బలవర్ధకమైన పోర్టిఫైడ్ బియ్యం ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని ఈ బియ్యంపై ఎలాంటి అపోహాలు లేకుండా వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టరు టి నిశాంతి పేర్కొన్నారు. బుధవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మొబైల్ వాహనాల ద్వారా కార్డుదారులకు పంపిణి చేసే పోర్టిఫైడ్ బియ్యం బలవర్ధకమైనవని, ఇవి నకిలీ, ప్లాస్టిక్ బియ్యం కాదని అపోహాలు తొలగించుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ పాఠశాలలకు గత రెండు సంవత్సరాల నుంచి పంపిణి చేస్తున్నామన్నారు. గత నెల నుంచి పిఎంజికెఎవై పథకం ద్వారా ఈ బియ్యాన్ని ఉచితంగా పంపిణి చేస్తున్నారు. ఈబియ్యంలో రక్తహీనతను నివారించే ఐరన్, పోలిక్‌యాసిడ్, నాడి వ్యవస్థ, విటమిన్ బి పోషకాలున్నాయన్నారు. బియ్యం గింజలు ప్లాస్టిక్‌ను పోలి ఉంటాయని వాటిపై ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దన్నారు. ఇవి ప్లాస్టిక్ బియ్యం కాదని ఆమె వివరించారు. మహానంది మండలం చెంచులక్ష్మీగూడెంలో అస్వస్థతకు వచ్చినటు ్ల విచారించగా ఎటువంటి అస్వస్థతకు గురికాలేదన్నారు. అపోహాలకు గురికాకుండా పోర్టిఫైడ్ బియ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం పత్రికలు, ప్రసార మాధ్యమాలపై ఉందన్నారు. ఈ బియ్యాన్ని వండెటప్పుడు కొద్దిగా నీరు తగ్గించి వండితే అన్నం బాగు ఉంటుందని రెండు నుంచి మూడు పరా య్యాలు వండితే నీళ్లు వేసరు ఎన్నివేయాలో తెలిసిపోతుందని ఆమె పేర్కొన్నారు. పోర్టిఫైడ్ బియ్యాన్ని నకిలీ బియ్యంగా అపోహపడవద్దని అందరిని చైతన్యం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

ప్రయాణికులపై భారం లేకుండ సంక్రాంతికి బస్ సర్వీసులు - యం.డి.

విలేకర్లతో మాట్లాడుతున్న ఆర్టీసీ యం.డి.

నందికొట్కూరు,డిసెంబర్ 28,ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రయాణికులపై అధిక భారం లేకుండా సంక్రాంతి పండుగకు బస్ సర్వీసులను నడపడం జరుగుతుందని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారక తిరుమలరావు అన్నారు. బుధవారం యం.డి. ఆత్మకూరు, నందికొట్కూరు ఆర్టీసీ డిపోలను సంధర్శించారు. ఈ సంధర్భంగా బస్టాండులో ప్రయాణికులకు టాయిలెట్లు, త్రాగు నీరు. కనీస వసతులు ఉన్నాయా లేదా అని తిరిగి పరిశీలించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్యారేజ్‌ను తనిఖీ చేశారు. డిపోలో ఆర్టీసీ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఆర్టీసి లాభాలవైపు వెళ్ళేలా సిబ్బంది పని చేయాలని పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆల్‌ట్రా, సూపర్‌లగ్జరీ బస్సులలో నవీకరణ చేస్తున్నామని, సంక్రాంతి పండుగకు ప్రత్యేకంగా 6400 బస్సులను నడపేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దసరా పండుగకు అదనంగా చార్జీలు పెంచకు